క్లుప్తంగా

వరసిద్ధుని సేవలో జిల్లా ప్రత్యేక అధికారి



జిల్లా ప్రత్యేకాధికారికి స్వామి చిత్రపటం అందజేస్తున్న ఈఓ పెంచల కిశోర్

కాణిపాకం : జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా జిల్లా ప్రత్యేక అధికారి కె. వి.ఎన్ చక్రధర్ బాబు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి శనివారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. దర్శనార్థం విచ్చేసిన జిల్లా ప్రత్యేక అధికారి తొలుత ఆలయ అతిథి గృహానికి చేరుకోగా ఆలయ ఈఓ పెంచల కిశోర్ స్వాగతం పలికారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా ప్రత్యేక అధికారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం జిల్లా ప్రత్యేక అధికారికి వేద పండితులు వేద ఆశీర్వాదం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. చిత్తూరు ఆర్‌డీఓ శ్రీనివాసులు, ఐరాల తహశీల్దార్ మహేష్ కుమార్, ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, రవీంద్ర బాబు పాల్గొన్నారు.

జిల్లాకు 'పది' పరీక్షల అబ్జర్వర్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ‘పది’ పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణకు అబ్జర్వర్‌గా నియమితులైన జ్యోతిర్మయి శనివారం జిల్లా కేంద్రానికి వచ్చారు. విశాఖపట్టణం డైట్ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న ఆమెను జిల్లా పదో తరగతి పరీక్షల అబ్జర్వర్‌గా నియమించారు. ఆమె మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్1వ తేదీ వరకు పది పరీక్షలను పర్యవేక్షిస్తారు. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయనున్నారు. పరీక్షల నిర్వహణలో పాటించాల్సిన నియమ, నిబంధనలను ఆదివారం చీఫ్, డిపార్ట్‌మెంట్ అధికారులకు సూచనలు ఇవ్వనున్నారు.

అక్రమ గ్రానైట్‌కు రూ.16.91 లక్షల జరిమానా



పోలీసులకు పట్టుబడిన లారీలు (ఫైల్)

శాంతిపురం : అక్రమంగా గ్రానైట్ రవాణా చేస్తూ పట్టుబడిన నాలుగు లారీలకు రూ16,91,866 జరిమానా విధించినట్లు రాళ్లబూదుగూరు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈనెల 5న కృష్ణపట్టణం ఓడ రేవుకు రవాణా అవుతున్న 4 లారీలను కుప్పం-మదనపల్లి జాతీయ రహదారిపై మొరసనపల్లి వద్ద పోలీసులు పట్టుకున్నారు. లారీలను సీజ్ చేసి మైన్స్, కమర్షియల్ ట్యాక్స్, రవాణా శాఖలకు సమాచారం అందివ్వడంతో ఆయా శాఖల అధికారులు గ్రానైట్ బ్లాకులను పరిశీలించి జరిమానాలను ఖరారు చేశారు. గనులు, భూగర్భ వనరుల శాఖ రూ 9,92,066, వాణిజ్య పన్నుల శాఖ రూ.3 లక్షలు, రవాణా శాఖ రూ 3,99,800 జరిమానా విధించాయని ఎస్ఐ చెప్పారు. అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వ్యక్తిగత గొడవలతో హత్య

- నిందితుడు, బాధితులు బంధువులే





హత్యకు గురైన రామకృష్ణ, రామకృష్ణ (ఫైల్)

పుంగనూరు : వ్యక్తిగత గొడవల కారణంగా పుంగనూరు మండలంలో ఓ యువకుడు దూరపు బంధువును శనివారం హత్య చేశాడు. వివరాలిలా ఉన్నాయి. పుంగనూరు మండలం కృష్ణాపురానికి చెందిన రామకృష్ణ (55), ఆయన కుమారుడు సురేష్ ఈనెల 10న ట్రాక్టర్‌తో మట్టి తోలుకుంటుండగా అదే గ్రామానికి చెందిన దూరపు బంధువులైన వెంకటరమణ, అతని కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. తమ ఇంటి ముందుగా ట్రాక్టర్ వెళ్లకూడదని గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటిమిట్ట గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు జరిగాయి. ఆ సమయంలో రామకృష్ణ కుటుంబ సభ్యులు, వెంకటరమణను కించ పరుస్తూ ప్రవర్తించడంతో ఇరువురి మధ్య వివాదం చెలరేగింది. దీనిని గమనించిన పోలీసులు ఇరువురికి సర్దిచెప్పి పంపేశారు. ఈ క్రమంలో శనివారం ఉదయం రామకృష్ణ, ఆయన కుమారుడు సురేష్‌పై వెంకట రమణ కొడవలితో దాడి చేశాడు. ఇద్దరూ తీవ్రంగా గాయ పడడంతో మదనపల్లె ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో రామకృష్ణ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంటనే పలమనేరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

ఆస్పత్రి వద్ద ఆందోళన..

ఈ కేసులో పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించలేదని, బాధిత కుటుంబం మదనపల్లె ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టింది. గతంలో నిందితుడికి, హతుడికి జరిగిన కేసుల్లో పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించలేదని ఆరోపించారు. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి మదనపల్లెలో బాధిత కుటుంబీకులను పరామర్శించారు.

కిండర్ గార్టెన్ జోన్ ప్రారంభం



కిండర్ గార్టెన్ జోన్‌ను ప్రారంభిస్తున్న ఆచార్యులు

కుప్పం : ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలులో కిండర్ గార్టెన్ యాక్టివిటీ తరగతి గదిని డెన్మార్క్‌కు చెందిన ప్రొఫెసర్ పల్లె జప్సన్ ప్రారంభించారు. శనివారం ఢిల్లీ పబ్లిక్ స్కూలు ప్రాంగణంలో ఐడీపీఎస్ చైర్మన్ దయానిధి ఆధ్వర్యంలో ఈ తరగతి గదిని ప్రారంభించారు. కుప్పంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభించడం శుభ పరిణామన్నారు. గ్రామీణ ప్రాంతమైన కుప్పంలో ఇంటర్నేషనల్ స్థాయి విద్యను అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.అరుల్ రాజ్, మౌళి, జస్టిసస్ ఐఆర్ఎమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

మొన్న అభినందన.. నిన్న అభిశంసన

- హత్య ఘటనపై పుంగనూరు సీఐ, హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్



ఎస్పీ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న పుంగనూరు సీఐ శ్రీనివాసులు (ఫైల్)

చిత్తూరు అర్బన్/పుంగనూరు : పుంగనూరు సీఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యంను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. పుంగనూరు మండలం ఒంటిమిట్ట గ్రామంలో శుక్రవారం రాత్రి లక్ష్మీనరసింహ స్వామి ఊరేగింపులో వెంకటరమణ, రామకృష్ణ కుటుంబాలు గొడవ పడ్డాయి. ఈ క్రమంలో శనివారం రామకృష్ణ హత్యకు గురయ్యాడు. ఈ వ్యవహారంలో నివేదిక ఇవ్వాలని డీఐజీ నుంచి ఆదేశాలు రావడంతో.. ఎస్పీ మణికంఠ ప్రాథమికంగా విచారించారు. సీఐ నిర్లక్ష్యంతో పాటు హెడ్ కానిస్టేబుల్ పనితీరు బాగలేదని ఎస్పీ నివేదిక ఇచ్చారు. దీంతో వీరిద్దరినీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా రెండు రోజుల కిందట చిత్తూరులో జరిగిన నేర సమీక్ష సమావేశంలో.. సీఐ శ్రీనివాసులు తన ఉత్తమ పనితీరుకు గానూ ఎస్పీ మణికంఠ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సరిగ్గా 24 గంటలు ముగిసేరికి ఆయన్ను విధుల నుంచి సస్పెండ్ చేయడం పోలీసుశాఖలో చర్చనీయాంశంగా మారింది. కేవలం అధికారపార్టీ సానుభూతిపరులకు ఏదైనా జరిగితే ఒకలా.. ప్రతి పక్ష పార్టీ మద్దతుదారులపై దాడులు జరిగితే మరోలా వ్యవహరిస్తుండం విమర్శలకు తావిస్తోంది.

రేసు కుక్కల దాడి.. 10 మేకలు బలి



కార్వేటినగరం : రేసు కుక్కలు (అడవి కుక్కలు) దాడి చేసి 10 మేకలను బలి తీసుకున్న సంఘటన మండల పరిధిలోని టీకేఎం పేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకు వివరాలు ఇలా.. టీకేఎం పేట గ్రామానికి చెందిన ఏసునాథ, సుందరమ్మకు చెందిన మేకలను ఇంటి ఆవరణలో ఉంచగా గురువారం రాత్రి రేసు కుక్కలు దాడిచేసి ఏసునాథన్‌కు చెందిన 6 మేకలను, అలాగే సుందరమ్మకు చెందిన 4 మేకలపై దాడి చేసి గాయ పరచడంతో 10 మేకలు మృతి చెందాయి. మేకలపై ఆధారపడి జీవనం గడుపుతున్నారని పేర్కొన్నారు.

రైలు నుంచి కిందపడి వ్యక్తి మృతి



మృతి చెందిన హేమకుమార్

చిత్తూరు కార్పొరేషన్ : రైలులో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రమాద వశాత్తు కాలు జారి పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. రైల్వే ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా.. స్థానిక సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన హేమకుమార్ (31) చిత్తూరు- తిరుపతి ఇంటర్‌సిటీ రైలులో వెళ్తుండగా చిత్తూరు సమీపంలోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద కాలు జారీ పడ్డారన్నారు. తీవ్ర గాయాలతో ఉన్న అతడిని రైల్వే సిబ్బంది గుర్తించి 108కి సమాచారం ఇచ్చారన్నారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

పోలీసు దొంగలు ?

- దొంగ నుంచి రూ.12.50 లక్షలు నొక్కేసిన వైనం ?
- రాయచోటిలో జరిగిన చోరీ కేసులో గుట్టువిప్పిన నిందితుడు

చిత్తూరు అర్బన్ : ఓ ఇంట్లో భారీ దొంగతనానికి పాల్పడ్డ నిందితుడిని పట్టుకున్న పోలీసులు.. అతడి నుంచి రికవరీ చేసిన సొత్తులో భారీగా నొక్కేశారు. ఏకంగా రూ.12.50 లక్షల నగదును తీసుకున్నారనే ఆరోపణలపై, ఓ డీఎస్పీ స్థాయి అధికారి రహస్యంగా విచారించడం చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. చిత్తూరు నగరంలో గతేడాది తాళం వేసిన ఇంటిని పగులగొట్టిన నిందితుడు చోరీకి పాల్పడ్డాడు. దాదాపు రూ.లక్షల్లో నగదు, అర కిలోకు పైగా బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. నిందితుడిని బెంగళూరులో పట్టుకున్న పోలీసులు.. కొద్ది మొత్తం నగదు, నగలు సీజ్ చేసి అరెస్టు కూడా చూపించారు. తాజాగా ఇదే దొంగను రాయచోటిలో ఓ చోరీ కేసులో పట్టుకున్న అక్కడి పోలీసులు విచారణ చేపట్టారు. చిత్తూరులో తాను చేసిన దొంగతనం సొమ్ముల నుంచి ఓ అధికారికి రూ.12.50 లక్షల నగదు ఇచ్చినట్లు ఆ దొంగ బాంబు పేల్చాడు. చిత్తూరులో జరిగిన చోరీ ఘటనలో నగదు, నగలు పోగొట్టుకున్న బాధితుడికి.. దొంగ నుంచి రికవరీ చేసిన మొత్తం ఇవ్వకుండా ఓ అధికారి తన చాక చక్యాన్ని ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని దొంగ నుంచి తీసుకుని, ఓ స్టేషన్‌లో పనిచేసే ముగ్గురు కానిస్టేబుళ్ల ఫోన్‌పే నుంచి ఆ అధికారి తీసుకున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న ఓ డీఎస్పీ స్థాయి అధికారి ముగ్గురు కానిస్టేబుళ్లను తన కార్యాలయానికి పిలిపించుకుని శనివారం విచారించారు. ‘అయ్యగారు తీసుకొమ్మంటేనే ఈ మొత్తాన్ని తీసుకున్నాం. మేము తలా రూ.10 వేలు తీసుకుని మిగిలింది అంతా ఆయనకే ఇచ్చేశాం సార్..’ అంటూ ముగ్గురు కానిస్టేబుళ్లు నిజాన్ని అంగీకరించినట్లు తెలుస్తోంది. మరి విషయాన్ని ఎస్పీ వరకు వెళ్లకుండా తొక్కిపెడుతున్నారా..? తీసుకున్న దాంట్లో మళ్లీ వాటాలు ఆశించి అవినీతి అధికారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారా..? అనే ప్రశ్నలకు రెండు మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

పోలీసుశాఖలో 'స్వచ్ఛాంధ్ర'



మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఏఎస్పీ , తదితరులు

చిత్తూరు అర్బన్ : నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం, ఆర్మ్‌డు రిజర్వు కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. చిత్తూరులోని పోలీసు కార్యాలయంలో ఏఎస్పీలు రాజశేఖర్‌రాజు, శివానంద కిషోర్ కలిసి మొక్కలు నాటారు. ఏఆర్ డీఎస్పీ మహబూబ్‌బాష, ఆర్ఐ సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదు ..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్

- దళితుడు అయితే వంగి సలాం కొట్టాలా?
- మేయర్లు, డిప్యూటీ మేయర్లు మారినప్పుడు ఏమయ్యారు మీరంతా
- దళితులను చిన్న చూపు చూస్తే ఊరుకొనేది లేదు
- టీడీపీ నాయకులపై ఎమ్మెల్యే థామస్ ఫైర్

కార్వేటినగరం : నియోజకవర్గం అభివృద్ధికి అడ్డుపడితే ఎవరినీ సహించబోనని, అయ్యా అయ్యా అంటూ సలాం కొట్టేవాడిని కాదు..నన్ను రెచ్చగొడితే వేరే లాంగ్వేజ్‌లో మాట్లాడుతా అని జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ టీడీపీ నాయకులపై నిప్పులు చెరిగారు. శనివారం పెనుమూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యా, అయ్యా అంటూ అగ్రకులస్తులకు సలాం కొట్టే వాడ్ని నేను కాదూ. నన్ను రెచ్చగొడితే ఎవ్వరనని చూడను వేరే భాషలో మాట్లాడుతా అని టీడీపీ నాయకులను హెచ్చరించారు. మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు అందరూ అధికార పార్టీకి మారినప్పుడు ఏమయ్యారు మీరంతా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీలో ఉంటూ తనని విమర్శించే వారిని క్షమించబోనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేను ఆర్డినరీ ఎమ్మెల్యేను కానూ ప్రపంచ దేశాలను చుట్టి వచ్చిన మేధావిని, నాకు ప్రపంచ దేశాల్లో కార్లు, బంగళాలు ఉన్నాయి. వేరేవారి వద్ద మీ పప్పులు ఉడకవు కాబట్టే ఈ థామస్ వద్ద చూపిస్తున్నారు. మీడియా ముందు కాబట్టి పచ్చి బూతులు తిట్టలేకపోతున్నా..అంటూ టీడీపీలో ఉంటూ తనపై విమర్శలు చేస్తున్న వారిపై ఎమ్మెల్యే విరుచుకుపడ్డాడు. నేను దళితుడనే చులకన భావంతో చూస్తున్నారా...? నేను దళితుడైనంత మాత్రం మీకు వంగి వంగి సలాంలు కొట్టాలా..? నాకు అంతటి కర్మ పట్టలేదు. నాకు తిక్కరేగిందా మీ అంతు చూస్తానని హెచ్చరించారు. దళితుడంటే అంత చులకనా మీకు మీరు ఎవ్వరితోనైనా పెట్టుకొండి ఈ థామస్‌తో డ్రామాలు ఆడితే మీకు తగిన గుణపాఠం నేర్పేందుకు సిద్ధంగా ఉంటా పేదల కోసం రాజకీయానికి వచ్చా, మీకు వంగి, వంగి నమస్కారాలు చేసేందుకు కాదని దుయ్యబట్టారు. ఎస్సీ సామాజిక వర్గాన్ని అభివృద్ధి చేయడానికే ఎస్సీ నియోజకవర్గంగా కేటాయించారు. ఎస్సీలను తక్కువ చూస్తే ఊరుకునేది లేదని పత్రికలు కూడా ఎస్సీల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రైవేటు ఆస్పత్రులపై దాడులు

- నిబంధనలు లేనివాటికి షోకాజ్ నోటీసులు
- స్టేట్ ఎంసీహెచ్‌ఎస్ అడిషనల్ డైరెక్టర్ అనిల్ ఆదేశం

చిత్తూరు రూరల్ (కాణిపాకం): నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని స్టేట్ ఎంసీ హెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ అనిల్ ఆదేశించారు. చిత్తూరు నగరంలోని ప్రైవేటు ఆస్పత్రులపై శనివారం రాత్రి ఆయన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. ప్రధానంగా స్కానింగ్ సెంటర్, లేబర్ రూమ్‌ను తనిఖీ చేశారు. ప్రీతం ఆస్పత్రిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్కానింగ్ మిషన్ ను గుర్తించారు. స్కానింగ్ వివరాలపై ఆరా తీశారు. ఆ వివరాలు లేకపోవడంతో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఆ వివరాలు పక్కాగా లేకుంటే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అమ్మ ఆస్పత్రిని తనిఖీ చేసి స్కానింగ్ సెంటర్ రికార్డులను చూశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుధారాణి, జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట ప్రసాద్, అధికారులు గిరి ప్రసాద్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, జయరాముడు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటించాలి : డీఆర్‌ఓ



ప్రతిజ్ఞ చేయిస్తున్న సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణ

చిత్తూరు కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని డీఆర్‌ఓ మోహన్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. డీఆర్‌ఓ మాట్లాడుతూ.. ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని ప్రాంగణాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని చెప్పారు. అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమయం కేటాయించాలి..

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు సమయం కేటాయించాలని సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణ అన్నారు. శనివారం డీఈఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. తమ వంతు కృషి గా స్వచ్ఛత కార్యక్రమాలకు శ్రమదానం చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి వద్దు

కుప్పం : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామనే ప్రతిపాదనను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మానుకోవాలని.. అలాంటి ప్రతిపాదనలు చేస్తే ఊరుకోమని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు హెచ్చరించారు. ఇప్పటికే గిరిజనులు అనేక మంది వలస కూలీలుగా కేరళ, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్నారన్నారు. అన్ని కులాల్లో పేదలు ఉన్నారని.. పేదలను గుర్తించాలే కానీ అందరినీ అభివృద్ధి చెయ్యాలని ప్రభుత్వం గిరిజన జాబితాలో చేర్చినంత మాత్రాన అభివృద్ధి సాధ్యం కాదన్నారు.

సాక్షి చిత్తూరు
ఆదివారం । 16 । మార్చి । 2025



ప్రైవేటు ఆస్పత్రులపై దాడులు

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అడిషనల్ డైరెక్టర్ ఆదేశించారు. - 8లో



స్వచ్ఛత పాటించాలి

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఆర్‌ఓ కోరారు. - 8లో

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ ఆదివారం (సా)	సహర్ సోమవారం (ఉ)
చిత్తూరు	6-29	4-59
పుంగనూరు	6-30	5-04

న్యూస్‌రీల్

కాణిపాకంలో ప్రిన్సిపల్ సెక్రటరీ



స్వామి చిత్రపటం అందుకుంటున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

కాణిపాకం : కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని శనివారం రాష్ట్ర మైనారిటీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హర్షవర్ధన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు స్వాగతం పలికి స్వామి దర్శనం కల్పించారు. వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదం, చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ రవీంద్ర బాబు, సిబ్బంది కోదండపాణి, బాలాజీనాయుడు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిని కలిసిన ఇంచార్జి కలెక్టర్



జిల్లా ప్రత్యేక అధికారికి మొక్కను అందజేస్తున్న ఇంచార్జి కలెక్టర్ విద్యాధరి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా పర్యటనకు విచ్చేసిన జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్ బాబును ఇంచార్జి కలెక్టర్ విద్యాధరి మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఆయనను కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పర్యవేక్షణకు నియమితులైన జిల్లా ప్రత్యేక అధికారి పలు ప్రాంతాల్లో పర్యటించి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యలను పరిశీలించనున్నారు. అనంతరం జిల్లాలోని అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను ఇంచార్జి కలెక్టర్ ఆయనకు వివరించారు.

'పది' పరీక్షలకు అంతరాయం లేని కరెంటు



మాట్లాడుతున్న ఎస్‌ఈ ఇస్మాయిల్ అహ్మద్, చిత్రంలో ఈఈ మునిచంద్ర

చిత్తూరు కార్పొరేషన్ : 'పది' పరీక్షలకు అంతరాయం లేని కరెంటు సరఫరా ఇవ్వాలని ట్రాన్స్‌కో ఎస్‌ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. శనివారం అర్బన్ డివిజన్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వేసవికి కరెంటు కోతలు లేకుండా ముందుస్తుగా 11 కేవీ లైన్లను సర్వే చేయాలన్నారు. లైన్‌కు అడ్డంగా ఉన్న తీగలను తొలగించి, వదులుగా ఉన్న వైర్లను బిగుతుగా చేయాలన్నారు. సెక్షన్ల వారీగా లోడ్ మానిటరింగ్ చేసి ఎక్కడెక్కడ ఓవర్‌లోడ్ ఉందో గుర్తించాలన్నారు. చిత్తూరులో 160 కేవీ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లు 4, బంగారుపాళ్యం 2, నగరిలో 2 అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లు పెడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఈఈ మునిచంద్ర, జగదీష్, ఏఈ ప్రసన్న ఆంజనేయులు, డీఈలు ప్రసాద్, ఆనంద్, కొండయ్య, ఏఏఓ గీత, ఏఈలు, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఒత్తిడిని పోగొట్టాలి



మాట్లాడుతున్న ఏపీసీ వెంకటరమణ

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో కేజీబీవీ పాఠశాలల్లో నియమితులైన హెల్త్ కౌన్సిలర్‌లు విద్యార్థుల్లో ఒత్తిడిని పోగొట్టేలా దృష్టి సారించాలని జిల్లా సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణ అన్నారు. శనివారం డీఈఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెల్త్ కౌన్సిలర్‌లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరీక్షలంటే భయం, తీవ్ర ఒత్తిడి, మానసిక, వ్యక్తిగత సమస్యలతో ఇబ్బంది పడే విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఏడుగురు హెల్త్ కౌన్సిలర్‌లను నియమించారన్నారు. జిల్లాలో నియమితులైన హెల్త్ కౌన్సిలర్‌లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలన్నారు. సమావేశంలో సమగ్రశిక్ష శాఖ గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఇంద్రాణి, తదితరులు పాల్గొన్నారు.

మామా.. ఆర్డర్ చేస్తున్నా..!

SUNDAY SPECIAL



● ఏడాది కిందట పెళ్లైన ఓ జంట ఉద్యోగం చేసుకుంటోంది. భర్త చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తే... భార్య ప్రైవేటుగా పనిచేస్తోంది. ఈ ఇద్దరూ వారి వృత్తిలో బిజీగా గడుపుతున్నారు. వంట చేయడం రాదు. దీంతో కొన్ని నెలలు వంట మనిషిని పెట్టుకున్నారు. రుచి లేదని ఆమెను చాలించారు. ఈ కారణంగా ఎక్కువగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను ఆశ్రయిస్తుంటారు. ఆస్పత్రి ఆవరణం, పలమనేరు రోడ్డు, మురకంబట్టు రోడ్డు, లేకుంటే తమిళనాడులోని వేలూరుకు సైతం వెళుతున్నారు.

కొత్త జంటలు వంటపై తంటాలు పడుతోంది. పెళ్లి కూతుర్లు వంటింట్లో అడుగు పెట్టాలంటే తెగ ఫీలైపోతున్నారు. వంట చేయడం రాక కొంత మంది వంట గదికి దూరంగా ఉండిపోతున్నారు. మరికొంత మంది పని ఒత్తిళ్లతో వంట దగ్గరికి వెళ్లలేకపోతున్నారు. ఇంకొంత మంది యూట్యూబ్ పాఠాలతో వంట వండేందుకు అపసోపాలు పడుతున్నారు. వారు వండిందే వారికే నచ్చక సింపుల్‌గా ఆన్‌లైన్ ఆర్డర్లు పెట్టుకుంటున్నారు. లేకుంటే ఫాస్ట్ ఫుడ్‌ను వెతుక్కుంటున్నారు. వీటి సంఖ్య జిల్లాలో గణనీయంగా పెరిగింది. ఇలా ఆరగించడం వల్ల అనారోగ్య సమస్యలు తప్పవని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

- కొత్త జంటలకు వంట కష్టాలు
- ఆన్‌లైన్‌లో ఆర్డర్ల వెల్లువ
- వంట గదిని ముట్టుకోని వైనం
- కొందరు యూట్యూబ్ ద్వారా వంట పాఠాలు.. ఇంకొందరికి పని ఒత్తిళ్లు
- ఫాస్ట్ ఫుడ్‌కు రుచి మరిగిన వైనం
- వెంటాడుతున్న అనారోగ్య సమస్యలు

కాణిపాకం : ఒకప్పుడు పెళ్లి చూపులంటే.. వరుడు వైపు వరకట్నంతో పాటు అమ్మాయికి వంటా వచ్చా అని అడిగేవాళ్లు. ఏ రకమైనవి ఎక్కువగా వండుతావ్ అని గుచ్చి గుచ్చి ప్రశ్నించేవారు. అప్పట్లో చదువు, ఉద్యోగం చూసేవారు కాదు. అమ్మాయి చక్కగా వండి పెడుతూ..ఇంట్లో ఉంటే చాలనుకునేవారు. ఇప్పుడు అమ్మాయి ఎంత వరకు చదువుకుంది..ఏం చేస్తోంది అని మాత్రమే చూస్తున్నారు. వధువు వైపు నుంచి...వరుడు చదువు, ఉద్యోగం, ఫ్యామిలీ పరిస్థితి చూసి..పెళ్లి ఫిక్స్ చేసేస్తున్నారు. అమ్మాయికి వంట వచ్చా అని అడిగే వాళ్లు పూర్తిగా కరువయ్యారు.

బయట ఫుడ్ డేంజర్..?

అధికంగా బయట ఫుడ్ తినడం వల్ల అనారోగ్య సమస్యలు తప్పవని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, బ్రెయిన్ స్ట్రోక్, క్యాన్సర్, రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ తదితర సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా పెళ్లైన వారు లావు కావడానికి ఇది కూడా ఒక కారణమని వెల్లడిస్తున్నారు.

చదువులపైనే దృష్టి పెడుతున్నారు..

ఒకప్పుడు ఆడ పిల్లలు 10 ఏళ్ల వయస్సు వచ్చిందంటేనే తల్లులు వంటింటికి తీసుకెళ్లి రకరకాల వంటలు చేయడం నేర్పేవాళ్లు. అత్తారింటికి వెళితే మీ అమ్మ వంట చేయడం నేర్పలేదా అని మమ్మలను చులకనగా మాట్లాడతారని తల్లులు పట్టుబట్టి వాళ్ల పిల్లలకు వంట నేర్పేవాళ్లు. ఇప్పుడు పల్లె, పట్నం అనే తేడా లేకుండా తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటి నుంచి అల్లారు ముద్దుగా పెంచుతున్నారు. పిల్లల చదువుపై దృష్టి పెడుతున్నారు. బాగా చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం, ప్రభుత్వం ఉద్యోగం, డాక్టర్ అవ్వాలని, ఇతర ఉద్యోగాల కోసం అన్వేషిస్తున్నారు. ఇందులో చాలా మంది ఉన్నత చదువుల కోసం బయట రాష్ట్రాలకు, విదేశాలకు పంపుతున్నారు. ఒకప్పుడు మగ పిల్లలను చదివిస్తే ప్రయోజకుడై..పోషిస్తారని అనుకునేవాళ్లు. ఇప్పుడు మగ పిల్లలతో పాటు ఆడ పిల్లలను సమానంగా చదివిస్తున్నారు. చదువు తప్ప మరేది ముట్టుకోనివ్వడం లేదు. ఈ క్రమంలో ఆడ పిల్లలు వంటింటికి దూరమవుతున్నారు. తల్లులు సైతం పెళ్లైతే వంట నేర్చుకుంటుంది లే అని తేలికగా వదిలేస్తున్నారు.

రిజిస్ట్రర్ కార్యాలయంలో జరిగిన పెళ్లిళ్ల వివరాలు

2022	2568
2023	4019
2024	4214
2025	1638

హోటళ్ల వివరాలు

హోటళ్లు	73
రెస్టారెంట్‌లు	395
క్యాంటీన్లు	98
దాబాలు	56

వంట చేయడం రాదు

పెళ్లైన కొత్త జంటలు లగ్జరీ లైఫ్ వెతుక్కుంటున్నారు. పెళ్లికి ముందు నుంచే ఏ పని ముట్టుకోకుండా జీవించేయాలని కలలు కంటున్నారు. ముఖ్యంగా ఆడ పిల్లలు పుట్టింట్లో ఉన్నట్లుగా ఉండాలని కోరుకుంటున్నారు. అత్తారింటికి వెళ్లినా.. కాఫీ అంటే బెడ్ రూమ్‌కే వచ్చేయాలనే అనుకుంటున్నారు. వంట వచ్చిన మొగుడైతే ఇంకా బెటర్ అని మొహమాటం లేకుండా చెప్పేస్తున్నారు. ఇలా పుట్టింట్లో వంట నేర్చుకోక కొత్త పెళ్లి కూతుర్లు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా కాపురం పెట్టిన వారైతే వంట కోసం తంటాలు పడుతున్నారు. కొందరు యూట్యూబ్ చూసి వంట పాఠాలు నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నంలో చేతులు కాల్చుకుంటూ వద్దురా..ఈ వంట తంటా అంటూ చాలించుకుంటున్నారు. ఆ వండిన వంట రుచికరంగా లేకపోవడంతో అబ్బాయిలు ఆమడదూరం వెళ్లిపోతున్నారు. ఇక ఉద్యోగ రీత్యా దంపతులు ఇద్దరూ వంటింటికి దూరంగా ఉంటున్నారు. 8 గంటల పని, తర్వాత ఇంటి పని, ఇతర పనులు వెరసి అలసిపోతున్నారు.

ఫాస్ట్ ఫుడ్‌కు జై కొడుతున్నారు

దంపతులు ఇద్దరూ సంపాదన మీద పోటీ పడుతున్నారు. బిజీ లైఫ్‌లో పడిపోతున్నారు. నువ్వా నేనా అంటూ పనుల్లో నిమగ్నమైపోతున్నారు. ఈ తరుణంలో భార్య వంటింటికి దూరమై బయట ఫుడ్ కోసం అన్వేస్తున్నారు. అలాగే చాలా మంది వంట రాక అల్లాడిపోతున్నారు. యూట్యూబ్ చూసి వండిన ఆ టేస్ట్ రాకపోవడంతో ముద్ద మింగుడు పడడం లేదు. దీంతో ఫాస్ట్ ఫుడ్‌పై పడిపోతున్నారు. మూడు పూటల ఫాస్ట్‌ఫుడ్‌ను ఆరగిస్తున్నారు. లేకుంటే దర్జాగా ఇంట్లో కూర్చొని ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్లు పెట్టుకుంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే వాళ్ల పరిస్థితి అయితే అర్ధరాత్రి కూడా ఆర్డర్లు పెట్టుకుని ఆవురావురమని తినేస్తున్నారు. ఫుడ్ దొరక్కపోయినా పిజ్జాలు, బర్గర్‌లు తెప్పించుకుని కడుపు నింపుకుంటున్నారు. దీని ఫలితంగా జిల్లాలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు విచ్చలవిడిగా పుట్టుకొచ్చాయి. బిర్యానీ సెంటర్లు సందుకొక్కటి ఉన్నాయి. వీరి రాకతో ఆ సెంటర్లు, హోటళ్లు నిండిపోతున్నాయి. కొత్త జంటలతో కళకళలాడుతున్నాయి.



అనారోగ్యం పాలుకావద్దు



ఫాస్ట్ ఫుడ్ ప్రస్తుత సమాజంలో ఫ్యాషన్‌గా మారింది. పేద, మధ్య ధనిక తేడా లేకుండా ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా కొత్తగా పెళ్లైన వారు చాలా మందికి వంట రాదు అని బయట ఫుడ్ తింటున్నారు. ఇది మంచిది కాదు. వీలైనంత వరకు తగ్గించుకుంటే మంచిది. తాజాగా వండి తినడం ఉత్తమం. బయట తినడం వల్ల అనేక రోగాలు మనిషిని చుట్టుముడుతాయి.

– వెంకట ప్రసాద్, వైద్య నిపుణుడు, చిత్తూరు

ప్లాస్టిక్ కవర్లు వద్దు.. కాటన్ బ్యాగులే ముద్దు

చిత్తూరు అర్బన్ : పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్ల వినియోగం మానేయాలని.. వాటి స్థానంలో జ్యూట్, కాటన్ సంచులనే వాడాలని జిల్లా ప్రత్యేకాధికారి చక్రధర్‌బాబు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలిసి విద్యార్థుల చేత ప్లాస్టిక్ వినియోగం తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేయించి, మొక్కలు నాటారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద మానవ హారం నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ.. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించాలని అప్పుడే పర్యావరణాన్ని కాపాడినట్లవుతుందన్నారు. చక్రధర్‌బాబు మాట్లాడుతూ.. ఘన వ్యర్థ నిర్వహణ సజావుగా సాగాలంటే ప్లాస్టిక్ వాడకం నిషేధించాలన్నారు. చిత్తూరులో మున్సిపల్ కార్పొరేషన్ సేకరిస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి విద్యుత్ తయారుచేసే ప్లాంట్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ.. ప్రజలు సమాజాన్ని శుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలన్నారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలు, అధికారులతో కలిసి నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, ఆర్డీవో శ్రీనివాసులు, కమిషనర్ నరసింహ ప్రసాద్, ప్రజారోగ్యశాఖ అధికారి డా.లోకేష్ పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ప్రత్యేకాధికారి, ప్రజాప్రతినిధులు

ఇస్కాఫ్ జిల్లా కమిటీ ఎంపిక



మాట్లాడుతున్న శ్రీధర్‌రావు

చిత్తూరు కార్పొరేషన్ : ఇస్కాఫ్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌రావు తెలిపారు. శనివారం చిత్తూరులో భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కాఫ్) 4వ మహాసభలో కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ఏ.ఆర్.సౌందర్ రాజన్, జిల్లా కార్యదర్శి ఎం.నాగముని, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గ, జిల్లా ఉపాధ్యక్షుడిగా చంద్రయ్య, కోశాధికారి బాలాజీ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 1941లో ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్ పేరుతో మహాత్మా గాంధీ, నెహ్రూ, సరోజినీ నాయుడు ఇతర నాయకుల సహకారంతో ప్రారంభమైందన్నారు. 1952లో ఇండోస్ సోవియట్ సాంస్కృతిక సంఘంగా మారిందన్నారు. సంస్థకు జస్టిస్ వి.ఆర్.కృష్ణయ్య, జస్టిస్ బీ.పీ.జీవన్ రెడ్డి, రాజ్యసభ మాజీ ఎం.పీ.సయ్యద్ అజిత్ బాషా ప్రముఖులు జాతీయ స్థాయిలో పనిచేశారని కొనియాడారు. ప్రపంచ శాంతికి తోడ్పడటం, ఆర్థిక సంక్షోభాలను అధిగమించడం, ఇరుగు పొరుగు దేశాలతో స్నేహ పూర్వక సంబంధాలు పెంపొందించడం కోసం ఇస్కాఫ్‌లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య, నాగమణి, సౌందర్ రాజన్ , నాగరాజు పాల్గొన్నారు.

స్వచ్ఛ ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్‌బాబు, ఇన్‌చార్జ్ కలెక్టర్

ఐరాల : చెత్త నుంచి గ్రామ పంచాయతీలకు ఆదాయం చేకూర్చాలని జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్‌బాబు ఆదేశించారు. శనివారం మండలంలోని కాణిపాకం పంచాయతీలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చక్రధర్‌బాబు, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విద్యాధరితో కలిసి పాల్గొన్నారు. పంచాయతీలో చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరు, సంబంధిత అంశాలను జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు, డీపీఆర్‌సీ కో–ఆర్డినేటర్ షణ్ముఖరావ్ జిల్లా ప్రత్యేక అధికారికి వివరించారు. గ్రీన్ అంబాసిడర్లను చక్రధర్‌బాబు, విద్యాధరి సన్మానించారు. అనంతరం అధికారులు, గ్రీన్ అంబాసిడర్లతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఆర్‌డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మహేష్‌కుమార్, ఎంపీడీఓ ధనలక్ష్మి, ఈఓపీఆర్డీ కుసుమకుమారి, పీఆర్ ఏఈ జయచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నందకుమార్, ఏపీఓ సంధ్యారాణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోరెన్సిక్ ల్యాబ్ పరిశీలన



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ

చిత్తూరు అర్బన్ : చిత్తూరులోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ (ఆబ్కారీ) శాఖకు సంబంధించిన ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఎస్పీ మణికంఠ శనివారం పరిశీలించారు. నకిలీ మద్యం, మాదక ద్రవ్యాల విశ్లేషణ విధానాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడున్న యంత్ర పరికరాల కచితత్వాన్ని, వెలువరించే నివేదికలపై అధికారులతో మాట్లాడారు. అనంతరం మత్తు పదార్థాల బారిన పడ్డ వారిని, బయటపడేసే డీ–అడిక్షన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఎక్సైజ్, పోలీసు శాఖ సంయుక్తంగా పనిచేసి అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలను నివారించాల్సి ఉందన్నారు. ఇందు కోసం ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. ఎస్పీ వెంట సీఐలు జయరామయ్య, నెట్టికంటయ్య, నిత్యబాబు ఉన్నారు.

మాతా శిశు ఆరోగ్యమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న స్టేట్ ఎంసీహెచ్ నోడల్ అధికారి అనిల్

చిత్తూరు రూరల్ (కాణిపాకం) : మాతా శిశు ఆరోగ్యమే లక్ష్యంగా పని చేయాలని స్టేట్ ఎంసీహెచ్ నోడల్ అధికారి అనిల్ ఆదేశించారు. చిత్తూరు నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించారు. మాతా శిశు సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విధిగా పాటించాలన్నారు. గర్భిణులు , బిడ్డకు ఆరోగ్య సేవలను అందించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. పుట్టిన బిడ్డను పీహెచ్‌సీ వైద్యులు పర్యవేక్షించాలన్నారు. మాతా శిశు మరణాల నివారణకు కృషి చేయాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ సుధారాణి, జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట ప్రసాద్ ఉన్నారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

- రేపటి నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షల నిర్వహణ
- డీఈఓ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు
- సమావేశంలో డీఆర్‌ఓ మోహన్‌కుమార్ వెల్లడి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీఆర్‌ఓ మోహన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో ‘పది’ పరీక్షల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఈనెల 17 నుంచి మార్చి 31 వరకు ఎస్ఎస్‌సీ, ఏప్రిల్ 1వతేదీ వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షలకు 118 కేంద్రాల్లో 20,954 మంది రెగ్యులర్, 294 మంది ప్రైవేట్ విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. దీంతో పాటు 20 పరీక్షా కేంద్రాలలో 1,165 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు మొత్తం 22,413 మంది హాజరు కానున్నారన్నారు.

సమయానికి కేంద్రాలకు చేరుకోవాలి

‘పది’ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని డీఆర్‌ఓ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, ఓపెన్ స్కూల్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉదయం 9.30 గంటల లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం అయితే 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఉండదని చెప్పారు. విద్యార్థులు ఆర్‌టీసీ బస్సుల్లో హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్, డిపార్ట్‌మెంట్, ఇన్విజిలేటర్‌లను నియమించినట్లు తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఓ మోహన్‌కుమార్

పరీక్ష కేంద్రాల వద్ద 163 నియమాలు

ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 163 భారత న్యాయ సంహిత నియమాలు వర్తిస్తాయన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఎలాంటి జిరాక్స్ కేంద్రాలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పరీక్ష కేంద్రాల్లో జిరాక్స్ మిషన్‌లు, సీసీ కెమెరాలు పని చేయకుండా పరీక్షలు పూర్తి అయ్యే వరకు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. జిల్లాలో 11 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సమస్యల పరిష్కారం కోసం డీఈఓ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు. సమస్యలున్నట్లైతే 9032185001 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో డీఈఓ వరలక్ష్మి,, ఏడీ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వరసిద్ధుని సేవలో జిల్లా ప్రత్యేక అధికారి



జిల్లా ప్రత్యేకాధికారికి స్వామి చిత్రపటం అందజేస్తున్న ఈఓ పెంచల కిశోర్

కాణిపాకం : జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా జిల్లా ప్రత్యేక అధికారి కె. వి.ఎన్ చక్రధర్ బాబు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి శనివారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. దర్శనార్థం విచ్చేసిన జిల్లా ప్రత్యేక అధికారి తొలుత ఆలయ అతిథి గృహానికి చేరుకోగా ఆలయ ఈఓ పెంచల కిశోర్ స్వాగతం పలికారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా ప్రత్యేక అధికారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం జిల్లా ప్రత్యేక అధికారికి వేద పండితులు వేద ఆశీర్వాదం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, ఐరాల తహశీల్దార్ మహేష్ కుమార్, ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, రవీంద్ర బాబు పాల్గొన్నారు.

జిల్లాకు ‘పది’ పరీక్షల అబ్జర్వర్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ‘పది’ పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణకు అబ్జర్వర్‌గా నియమితులైన జ్యోతిర్మయి శనివారం జిల్లా కేంద్రానికి వచ్చారు. విశాఖపట్టణం డైట్ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న ఆమెను జిల్లా పదో తరగతి పరీక్షల అబ్జర్వర్‌గా నియమించారు. ఆమె మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్1వ తేదీ వరకు పది పరీక్షలను పర్యవేక్షిస్తారు. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయనున్నారు. పరీక్షల నిర్వహణలో పాటించాల్సిన నియమ, నిబంధనలను ఆదివారం చీఫ్, డిపార్ట్‌మెంట్ అధికారులకు సూచనలు ఇవ్వనున్నారు.

అక్రమ గ్రానైట్‌కు రూ.16.91 లక్షల జరిమానా



పోలీసులకు పట్టుబడిన లారీలు (ఫైల్)

శాంతిపురం : అక్రమంగా గ్రానైట్ రవాణా చేస్తూ పట్టుబడిన నాలుగు లారీలకు రూ16,91,866 జరిమానా విధించినట్లు రాళ్లబూదుగూరు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈనెల 5న కృష్ణపట్టణం ఓడ రేవుకు రవాణా అవుతున్న 4 లారీలను కుప్పం–మదనపల్లి జాతీయ రహదారిపై మొరసనపల్లి వద్ద పోలీసులు పట్టుకున్నారు. లారీలను సీజ్ చేసి మైన్స్, కమర్షియల్ ట్యాక్స్, రవాణా శాఖలకు సమాచారం అందివ్వడంతో ఆయా శాఖల అధికారులు గ్రానైట్ బ్లాకులను పరిశీలించి జరిమానాలను ఖరారు చేశారు. గనులు, భూగర్భ వనరుల శాఖ రూ 9,92,066, వాణిజ్య పన్నుల శాఖ రూ.3 లక్షలు, రవాణా శాఖ రూ 3,99,800 జరిమానా విధించాయని ఎస్ఐ చెప్పారు. అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వ్యక్తిగత గొడవలతో హత్య

- నిందితుడు, బాధితులు బంధువులే





హత్యకు గురైన రామకృష్ణ, రామకృష్ణ (ఫైల్)

పుంగనూరు : వ్యక్తిగత గొడవల కారణంగా పుంగనూరు మండలంలో ఓ యువకుడు దూరపు బంధువును శనివారం హత్య చేశాడు. వివరాలిలా ఉన్నాయి. పుంగనూరు మండలం కృష్ణాపురానికి చెందిన రామకృష్ణ (55), ఆయన కుమారుడు సురేష్ ఈనెల 10న ట్రాక్టర్‌తో మట్టి తోలుకుంటుండగా అదే గ్రామానికి చెందిన దూరపు బంధువులైన వెంకటరమణ, అతని కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. తమ ఇంటి ముందుగా ట్రాక్టర్ వెళ్లకూడదని గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటిమిట్ట గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు జరిగాయి. ఆ సమయంలో రామకృష్ణ కుటుంబ సభ్యులు, వెంకటరమణను కించ పరుస్తూ ప్రవర్తించడంతో ఇరువురి మధ్య వివాదం చెలరేగింది. దీనిని గమనించిన పోలీసులు ఇరువురికి సర్దిచెప్పి పంపేశారు. ఈ క్రమంలో శనివారం ఉదయం రామకృష్ణ, ఆయన కుమారుడు సురేష్‌పై వెంకట రమణ కొడవలితో దాడి చేశాడు. ఇద్దరూ తీవ్రంగా గాయ పడడంతో మదనపల్లె ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో రామకృష్ణ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంటనే పలమనేరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

ఆస్పత్రి వద్ద ఆందోళన..

ఈ కేసులో పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించలేదని, బాధిత కుటుంబం మదనపల్లె ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టింది. గతంలో నిందితుడికి, హతుడికి జరిగిన కేసుల్లో పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించలేదని ఆరోపించారు. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి మదనపల్లెలో బాధిత కుటుంబీకులను పరామర్శించారు.

కిండర్ గార్టెన్ జోన్ ప్రారంభం



కిండర్ గార్టెన్ జోన్‌ను ప్రారంభిస్తున్న ఆచార్యులు

కుప్పం : ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలులో కిండర్ గార్టెన్ యాక్టివిటీ తరగతి గదిని డెన్మార్క్‌కు చెందిన ప్రొఫెసర్ పల్లె జప్సన్ ప్రారంభించారు. శనివారం ఢిల్లీ పబ్లిక్ స్కూలు ప్రాంగణంలో ఐడీపీఎస్ చైర్మన్ దయానిధి ఆధ్వర్యంలో ఈ తరగతి గదిని ప్రారంభించారు. కుప్పంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభించడం శుభ పరిణామన్నారు. గ్రామీణ ప్రాంతమైన కుప్పంలో ఇంటర్నేషనల్ స్థాయి విద్యను అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.అరుల్ రాజ్, మౌళి, జస్టిసస్ ఐఆర్ఎమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

రేసు కుక్కల దాడి.. 10 మేకలు బలి



కార్వేటినగరం : రేసు కుక్కలు (అడవి కుక్కలు) దాడి చేసి 10 మేకలను బలి తీసుకున్న సంఘటన మండల పరిధిలోని టీకేఎం పేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకు వివరాలు ఇలా.. టీకేఎం పేట గ్రామానికి చెందిన ఏసునాథ, సుందరమ్మకు చెందిన మేకలను ఇంటి ఆవరణలో ఉంచగా గురువారం రాత్రి రేసు కుక్కలు దాడిచేసి ఏసునాథన్‌కు చెందిన 6 మేకలను, అలాగే సుందరమ్మకు చెందిన 4 మేకలపై దాడి చేసి గాయపరచడంతో 10 మేకలు మృతి చెందాయి. మేకలపై ఆధారపడి జీవనం గడుపుతున్నారని పేర్కొన్నారు.

రైలు నుంచి కిందపడి వ్యక్తి మృతి



మృతి చెందిన హేమకుమార్

చిత్తూరు కార్పొరేషన్ : రైలులో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రమాదవశాత్తు కాలు జారి పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. రైల్వే ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా.. స్థానిక సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన హేమకుమార్ (31) చిత్తూరు– తిరుపతి ఇంటర్‌సిటీ రైలులో వెళ్తుండగా చిత్తూరు సమీపంలోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద కాలు జారీ పడ్డారన్నారు. తీవ్ర గాయాలతో ఉన్న అతడిని రైల్వే సిబ్బంది గుర్తించి 108కి సమాచారం ఇచ్చారన్నారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

పోలీసు దొంగలు ?

- దొంగ నుంచి రూ.12.50 లక్షలు నొక్కేసిన వైనం ?
- రాయచోటిలో జరిగిన చోరీ కేసులో గుట్టువిప్పిన నిందితుడు

చిత్తూరు అర్బన్ : ఓ ఇంట్లో భారీ దొంగతనానికి పాల్పడ్డ నిందితుడిని పట్టుకున్న పోలీసులు.. అతడి నుంచి రికవరీ చేసిన సొత్తులో భారీగా నొక్కేశారు. ఏకంగా రూ.12.50 లక్షల నగదును తీసుకున్నారనే ఆరోపణలపై, ఓ డీఎస్పీ స్థాయి అధికారి రహస్యంగా విచారించడం చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. చిత్తూరు నగరంలో గతేడాది తాళం వేసిన ఇంటిని పగులగొట్టిన నిందితుడు చోరీకి పాల్పడ్డాడు. దాదాపు రూ.లక్షల్లో నగదు, అర కిలోకు పైగా బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. నిందితుడిని బెంగళూరులో పట్టుకున్న పోలీసులు.. కొద్ది మొత్తం నగదు, నగలు సీజ్ చేసి అరెస్టు కూడా చూపించారు. తాజాగా ఇదే దొంగను రాయచోటిలో ఓ చోరీ కేసులో పట్టుకున్న అక్కడి పోలీసులు విచారణ చేపట్టారు. చిత్తూరులో తాను చేసిన దొంగతనం సొమ్ముల నుంచి ఓ అధికారికి రూ.12.50 లక్షల నగదు ఇచ్చినట్లు ఆ దొంగ బాంబు పేల్చాడు. చిత్తూరులో జరిగిన చోరీ ఘటనలో నగదు, నగలు పోగొట్టుకున్న బాధితుడికి.. దొంగ నుంచి రికవరీ చేసిన మొత్తం ఇవ్వకుండా ఓ అధికారి తన చాక చక్యాన్ని ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని దొంగ నుంచి తీసుకుని, ఓ స్టేషన్‌లో పనిచేసే ముగ్గురు కానిస్టేబుళ్ల ఫోన్‌పే నుంచి ఆ అధికారి తీసుకున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న ఓ డీఎస్పీ స్థాయి అధికారి ముగ్గురు కానిస్టేబుళ్లను తన కార్యాలయానికి పిలిపించుకుని శనివారం విచారించారు. ‘అయ్యగారు తీసుకొమ్మంటేనే ఈ మొత్తాన్ని తీసుకున్నాం. మేము తలా రూ.10 వేలు తీసుకుని మిగిలింది అంతా ఆయనకే ఇచ్చేశాం సార్..’ అంటూ ముగ్గురు కానిస్టేబుళ్లు నిజాన్ని అంగీకరించినట్లు తెలుస్తోంది. మరి విషయాన్ని ఎస్పీ వరకు వెళ్లకుండా తొక్కిపెడుతున్నారా..? తీసుకున్న దాంట్లో మళ్లీ వాటాలు ఆశించి అవినీతి అధికారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారా..? అనే ప్రశ్నలకు రెండు మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

మొన్న అభినందన.. నిన్న అభిశంసన

- హత్య ఘటనపై పుంగనూరు సీఐ, హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్



ఎస్పీ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న పుంగనూరు సీఐ శ్రీనివాసులు (ఫైల్)

చిత్తూరు అర్బన్/పుంగనూరు : పుంగనూరు సీఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యంను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. పుంగనూరు మండలం ఒంటిమిట్ట గ్రామంలో శుక్రవారం రాత్రి లక్ష్మీనరసింహ స్వామి ఊరేగింపులో వెంకటరమణ, రామకృష్ణ కుటుంబాలు గొడవ పడ్డాయి. ఈ క్రమంలో శనివారం రామకృష్ణ హత్యకు గురయ్యాడు. ఈ వ్యవహారంలో నివేదిక ఇవ్వాలని డీఐజీ నుంచి ఆదేశాలు రావడంతో.. ఎస్పీ మణికంఠ ప్రాథమికంగా విచారించారు. సీఐ నిర్లక్ష్యంతో పాటు హెడ్ కానిస్టేబుల్ పనితీరు బాగలేదని ఎస్పీ నివేదిక ఇచ్చారు. దీంతో వీరిద్దరినీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా రెండు రోజుల కిందట చిత్తూరులో జరిగిన నేర సమీక్ష సమావేశంలో.. సీఐ శ్రీనివాసులు తన ఉత్తమ పనితీరుకు గానూ ఎస్పీ మణికంఠ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సరిగ్గా 24 గంటలు ముగిసేరికి ఆయన్ను విధుల నుంచి సస్పెండ్ చేయడం పోలీసుశాఖలో చర్చనీయాంశంగా మారింది. కేవలం అధికారపార్టీ సానుభూతిపరులకు ఏదైనా జరిగితే ఒకలా.. ప్రతి పక్ష పార్టీ మద్దతుదారులపై దాడులు జరిగితే మరోలా వ్యవహరిస్తుండం విమర్శలకు తావిస్తోంది.

పోలీసుశాఖలో ‘స్వచ్ఛాంధ్ర’



మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఏఎస్పీ , తదితరులు

చిత్తూరు అర్బన్ : నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం, ఆర్ముడు రిజర్వు కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. చిత్తూరులోని పోలీసు కార్యాలయంలో ఏఎస్పీలు రాజశేఖర్‌రాజు, శివానంద కిషోర్ కలిసి మొక్కలు నాటారు. ఏఆర్ డీఎస్పీ మహబూబ్‌బాష, ఆర్ఐ సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదు ..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్

- దళితుడు అయితే వంగి సలాం కొట్టాలా?
- మేయర్లు, డిప్యూటీ మేయర్లు మారినప్పుడు ఏమయ్యారు మీరంతా
- దళితులను చిన్న చూపు చూస్తే ఊరుకొనేది లేదు
- టీడీపీ నాయకులపై ఎమ్మెల్యే థామస్ ఫైర్

కార్వేటినగరం : నియోజకవర్గం అభివృద్ధికి అడ్డుపడితే ఎవరినీ సహించబోనని, అయ్యా అయ్యా అంటూ సలాం కొట్టేవాడిని కాదు..నన్ను రెచ్చగొడితే వేరే లాంగ్వేజ్‌లో మాట్లాడుతా అని జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ టీడీపీ నాయకులపై నిప్పులు చెరిగారు. శనివారం పెనుమూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యా, అయ్యా అంటూ అగ్రకులస్తులకు సలాం కొట్టే వాడ్ని నేను కాదూ. నన్ను రెచ్చగొడితే ఎవ్వరనని చూడను వేరే భాషలో మాట్లాడుతా అని టీడీపీ నాయకులను హెచ్చరించారు. మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు అందరూ అధికార పార్టీకి మారినప్పుడు ఏమయ్యారు మీరంతా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీలో ఉంటూ తనని విమర్శించే వారిని క్షమించబోనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేను ఆర్డినరీ ఎమ్మెల్యేను కానూ ప్రపంచ దేశాలను చుట్టి వచ్చిన మేధావిని, నాకు ప్రపంచ దేశాల్లో కార్లు, బంగళాలు ఉన్నాయి. వేరేవారి వద్ద మీ పప్పులు ఉడకవు కాబట్టి ఈ థామస్ వద్ద చూపిస్తున్నారు. మీడియా ముందు కాబట్టి పచ్చి బూతులు తిట్టలేకపోతున్నా..అంటూ టీడీపీలో ఉంటూ తనపై విమర్శలు చేస్తున్న వారిపై ఎమ్మెల్యే విరుచుకుపడ్డాడు. నేను దళితుడనే చులకన భావంతో చూస్తున్నారా...? నేను దళితుడైనంత మాత్రం మీకు వంగి వంగి సలాంలు కొట్టాలా..? నాకు అంతటి కర్మ పట్టలేదు. నాకు తిక్కరేగిందా మీ అంతు చూస్తానని హెచ్చరించారు. దళితుడంటే అంత చులకనా మీకు మీరు ఎవ్వరితోనైనా పెట్టుకొండి ఈ థామస్‌తో డ్రామాలు ఆడితే మీకు తగిన గుణపాఠం నేర్పేందుకు సిద్ధంగా ఉంటా పేదల కోసం రాజకీయానికి వచ్చా. మీకు వంగి, వంగి నమస్కారాలు చేసేందుకు కాదని దుయ్యబట్టారు. ఎస్సీ సామాజిక వర్గాన్ని అభివృద్ధి చేయడానికే ఎస్సీ నియోజకవర్గంగా కేటాయించారు. ఎస్సీలను తక్కువ చూస్తే ఊరుకునేది లేదని పత్రికలు కూడా ఎస్సీల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రైవేటు ఆస్పత్రులపై దాడులు

- నిబంధనలు లేనివాటికి షోకాజ్ నోటీసులు
- స్టేట్ ఎంసీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ అనిల్ ఆదేశం

చిత్తూరు రూరల్ (కాణిపాకం): నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని స్టేట్ ఎంసీ హెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ అనిల్ ఆదేశించారు. చిత్తూరు నగరంలోని ప్రైవేటు ఆస్పత్రులపై శనివారం రాత్రి ఆయన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. ప్రధానంగా స్కానింగ్ సెంటర్, లేబర్ రూమ్ను తనిఖీ చేశారు. ప్రీతం ఆస్పత్రిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్కానింగ్ మిషన్ ను గుర్తించారు. స్కానింగ్ వివరాలపై ఆరా తీశారు. ఆ వివరాలు లేకపోవడంతో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఆ వివరాలు పక్కాగా లేకుంటే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అమ్మ ఆస్పత్రిని తనిఖీ చేసి స్కానింగ్ సెంటర్ రికార్డులను చూశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుధారాణి, జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట ప్రసాద్, అధికారులు గిరి ప్రసాద్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, జయరాముడు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటించాలి : డీఆర్ఓ

చిత్తూరు కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని డీఆర్ఓ మోహన్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. డీఆర్ఓ మాట్లాడుతూ.. ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని ప్రాంగణాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని చెప్పారు. అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమయం కేటాయించాలి..



ప్రతిజ్ఞ చేయిస్తున్న సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణ

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు సమయం కేటాయించాలని సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణ అన్నారు. శనివారం డీఈఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. తమ వంతు కృషి గా స్వచ్ఛత కార్యక్రమాలకు శ్రమదానం చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి వద్దు

కుప్పం : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామనే ప్రతిపాదనను రాష్ట్ర, కేంద్ర ప్రభు త్వాలు మానుకోవాలని.. అలాంటి ప్రతిపాదనలు చేస్తే ఊరుకోమని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు హెచ్చరించారు. ఇప్పటికే గిరిజనులు అనేక మంది వలస కూలీలుగా కేరళ, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్నారన్నారు. అన్ని కులాల్లో పేదలు ఉన్నారని.. పేదలను గుర్తించాలే కానీ అందరినీ అభివృద్ధి చెయ్యాలని ప్రభుత్వం గిరిజన జాబితాలో చేర్చినంత మాత్రాన అభివృద్ధి సాధ్యం కాదన్నారు.